ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 18.03.2024 సమయం: 1905 గంటలు

ముఖ్యాంశాలు

1. ఎలక్టోరల్ బాండ్‌లకు సంబంధించి ఈ నెల 21 లోగా పూర్తి వివరాలను వెల్లడించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను సుప్రీంకోర్టు ఈరోజు ఆదేశించింది.
2. కేంద్ర ఎన్నికల సంఘం ఆరు రాష్ట్రాల్లో హోం శాఖ కార్యదర్శులను, పశ్చిమ బెంగాల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌ను ఈరోజు పదవీ బాధ్యతల నుంచి తప్పించింది.
3. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని మత, కుల, వర్గం, భాష, ప్రాంతం ప్రాతిపదికన విభజించిందని ప్రధానమంత్రి నరేంద్రమోది విమర్శించారు.
4. అత్యవసర ప్రతిస్పందన యంత్రాంగాన్ని బలోపేతం చేయడంలో, విపత్తు ఉపశమన కార్యక్రమాలు కీలకమైన దశ అని జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ (NDMA) సభ్యుడు రాజేంద్ర సింగ్ చెప్పారు.

SC-SBI BOND

ఎలక్టోరల్ బాండ్‌లకు సంబంధించిన అన్ని వివరాలను, కొనుగోలుదారు, గ్రహీత అయిన రాజకీయ పార్టీల మధ్య సంబంధాన్ని వెల్లడించే ప్రత్యేక బాండ్ నంబర్‌లతో సహా మార్చి 21లోగా పూర్తి వివరాలను వెల్లడించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను సుప్రీంకోర్టు ఈరోజు ఆదేశించింది. ఐదుగురు న్యాయమూర్తులు, ప్రధాన న్యాయమూర్తి డి వై చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఎస్‌బిఐ బాండ్ల పూర్తి వివరాలను వెల్లడించాల్సిన అవసరం ఉందని ఇందులో "ఎలాంటి సందేహం లేదు" అని తెలిపింది. మార్చి 21 సాయంత్రం 5 గంటలలోగా బ్యాంకు అన్ని వివరాలను వెల్లడించిందని తెలుపుతూ ధర్మాసనం ముందు అఫిడవిట్ దాఖలు చేయాలని ఎస్‌బిఐ ఛైర్మన్‌ను ఆదేశించింది.

NSD

ECI- HOME SECYS

లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్ర ఎన్నికల సంఘం ఆరు రాష్ట్రాల్లో హోం శాఖ కార్యదర్శులను, పశ్చిమ బెంగాల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌ను ఈరోజు పదవీ బాధ్యతల నుంచి తప్పించింది. గుజరాత్, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో హోంశాఖ కార్యదర్శులను పదవీ బాధ్యతల నుండి తప్పించారు. మిజోరాం, హిమాచల్ ప్రదేశ్‌లోని సాధారణ పరిపాలనా విభాగం కార్యదర్శులు కూడా బదిలీ అయ్యారు. అంతేకాకుండా, బృహన్‌ముంబయి మున్సిపల్ కమిషనర్ ఇక్బాల్ సింగ్ చాహల్‌తో పాటు అదనపు కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లను పదవి నుంచి తొలగించాలని ఎన్నికల సంఘం ఆదేశించింది.

NSD

WB- DGP & IGP TRANSFER

కాగా పశ్చిమ బెంగాల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గా ఉన్న రాజీవ్ కుమార్ ను ఎన్నికల విధులతో సంబంధం లేని విధులకు బదిలీ చేయాలని, ఆయన తరువాతి స్థానంలో ఉన్న ముగ్గురు అర్హులైన అధికారులతో కూడిన ప్యానెల్ ను పంపాలని కూడా ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎన్నికల సంఘం ఆదేశించింది.

NSD

SIKKIM ELECTIONS

భారత ఎన్నికల సంఘం ఆదేశానుసారం సిక్కిం రాష్ట్రానికి ఎన్నికల షెడ్యూల్ మార్చి 20న నోటిఫికేషన్ జారీ కానుంది. నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ మార్చి 27వ తేదీన కాగా, నామినేషన్ల పరిశీలన మార్చి 28వ తేదీన జరుగుతుంది. అదే విధంగా, నామినేషన్ల ఉపసంహారణకు చివరి తేదీ మార్చి 30వ తేదీ. అలాగే ప్రభుత్వ సెలవు దినాల్లో ఎలాంటి నామినేషన్లను స్వీకరించబోమని పేర్కొన్నారు. సిక్కింలో ఎన్నికల ఏప్రిల్ 19వ తేదీన జరగనుండగా, జూన్ 2వ తేదీన న శాసనసభ ఓట్ల లెక్కింపు జరుగుతుంది. జూన్ 4వ తేదీన లోక్‌సభ ఓట్ల లెక్కింపు చేపడతారు. కాగా  సిక్కిం శాసన సభకు జూన్ 6వ తేదీలోగా ఎన్నికలు ముగించాల్సి ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

NSD

KOLKATA-BUILDING

పశ్చిమ బెంగాల్‌లో, కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఒక భవనం గత అర్ధరాత్రి కుప్పకూలడంతో ఇద్దరు వ్యక్తులు మరణించారు,  ఏడుగురు గాయపడ్డారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈరోజు ప్రమాద స్థలాన్ని సందర్శించి, కుప్పకూలిన ఐదంతస్తుల భవన అక్రమ నిర్మాణానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోల్‌కతా

పోలీస్ కమిషనర్ వినీత్ గోయల్‌ను ఆదేశించారు. గాయపడిన వ్యక్తులు చికిత్స పొందుతున్న ఆసుపత్రిని కూడా ఆమె సందర్శించారు.

NSD

REV. AJMER TRAIN MISHAP

రాజస్థాన్‌లో, అజ్మీర్-జైపూర్ రైలు మార్గంలో గత అర్థరాత్రి సబర్మతి-ఆగ్రా కంటోన్మెంట్ రైలు ఇంజన్ నాలుగు జనరల్ కోచ్‌లు మదర్ స్టేషన్ సమీపంలో పట్టాలు తప్పిన కారణంగా ఏర్పడిన అంతరాయాన్ని తొలగించి, అధికారులు రైళ్ల రాకపోకలను పునరుద్ధరించారు. అజ్మీర్‌లోని మదార్ రైల్వే స్టేషన్ సమీపంలో యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు కొనసాగుతున్నాయని నార్త్ వెస్టర్న్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ కెప్టెన్ శశికిరణ్ తెలిపారు. సబర్మతి-ఆగ్రా కంటోన్మెంట్ రైలు సర్వీసు బయల్దేరిన తర్వాత ఇతర రైళ్ల సర్వీసులను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ప్రమాదం కారణంగా ఆరు రైళ్ల సర్వీసులను రద్దు చేశారు. ఎనిమిది రైళ్ల సర్వీసులు పాక్షికంగా రద్దు కాగా, చాలా రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఈ ఘటనలో ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.

NSD

PM- JAGTIAL

తెలంగాణ జగిత్యాలలో జరిగిన విజయ సంకల్ప యాత్రలో ప్రధానమంత్రి నరేంద్రమోది ఈరోజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి బిజెపి కట్టుబడి ఉందని అన్నారు. బహిరంగ సభలో చూపిన ఆదరణ, ప్రేమ ఇందుకు సాక్ష్యమని అన్నారు. శక్తిని అవమానిస్తూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను విమర్శిస్తూ నరేంద్రమోది... చంద్రమండలంపై చంద్రయాన్ -3 ల్యాండర్ విక్రమ్ దిగిన చోటును శివశక్తి పాయింట్ గా నామకరణం చేసినట్టు చెప్పారు. ఇండియా కూటమి తెలంగాణ ప్రజలను

అవమానిస్తోందని అన్నారు. 2జి కుంభకోణం,  నేషనల్ హెరాల్డ్ , బోఫోర్ట్స్, పశుగ్రాసం వంటి కుంభకోణాలతో కుటుంబ పాలన పార్టీలు అవినీతి పార్టీలుగా మారాయని విమర్శించారు.

కాగా, కర్నాటకలోని శివమొగ్గలో  జరిగిన ర్యాలీలో ప్రధానమంత్రి మాట్లాడుతూ... బ్రిటిష్ వారు విభజించి పాలించు అనే సూత్రాన్ని కాంగ్రెస్ పార్టీకి అప్పగించారని ఆరోపించారు. కాంగ్రెస్  పార్టీ దేశాన్ని మత ప్రాతిపదికన విభజించిందని, కులం, వర్గం, భాష, ప్రాంతం ప్రాతిపదికన విభజిస్తోందని విమర్శించారు.

NSD

NDMA-CONFERENCE

అత్యవసర ప్రతిస్పందన యంత్రాంగాన్ని బలోపేతం చేయడంలో సామూహిక నేతృత్వంలోని విపత్తు ఉపశమన కార్యక్రమాలు కీలకమైన దశ అని జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ (NDMA) సభ్యుడు రాజేంద్ర సింగ్, నొక్కి చెప్పారు. ఈరోజు న్యూఢిల్లీలో పారిశ్రామిక భద్రత, విపత్తు ప్రమాదాల తగ్గింపుపై రెండు రోజుల సదస్సు ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ...విపత్తు ప్రమాదాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ సన్నద్ధం అయినప్పుడే సర్వత్రా సిద్ధమైనట్లుగా పరిగణించాలని ఆయన అన్నారు. సురక్షిత సంస్కృతిపై మాట్లాడుతూ, విపత్తు ప్రమాద నిర్వహణ కోసం పరిశ్రమ 'టీమ్ ఇండియా' విధానంతో పనిచేయాల్సిన అవసరం ఉందని శ్రీ సింగ్ అన్నారు. విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, సంస్థలు, స్థానిక ప్రజలతో సహా అందరి భాగస్వాముల సహకారం చాలా కీలకమని ఆయన అన్నారు.

NSD

ASSAM - LS POLLS

అస్సోంలో లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం ప్రారంభమైంది. రాష్ట్రంలోని 14 స్థానాలకు మూడు దశల్లో పోలింగ్ జరగనుంది. బిజెపి, దాని మిత్రపక్షాలు అసోమ్ గణ పరిషత్, యుపిపిఎల్ మొత్తం 14 స్థానాలకు తమ అభ్యర్థులను ప్రకటించాయి. కాగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, సీనియర్ బిజెపి నాయకుడు హిమంత బిస్వా శర్మ ఈ రోజు కరీంగంజ్ స్థానంలో ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఇతర సీనియర్ నేతలు కూడా ఈరోజు బహిరంగ సభలు, ర్యాలీలకు హాజరవుతున్నారు.

NSD

DENGUE CONCLAVE

కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి లామ్‌చోంగోయ్ స్వీటీ చాంగ్సన్ డెంగ్యూపై పోరాటంలో బహుళ రంగాల ప్రణాళిక అవశ్యకతను నొక్కి చెప్పారు. న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన డెంగ్యూ కాన్‌క్లేవ్‌లో ఆమె ప్రసంగిస్తూ, డెంగ్యూ కేసులు శర వేగంతో పెరుగుతున్నాయని అన్నారు. గత ఏడాది దేశంలో మూడు లక్షల డెంగ్యూ కేసులు నమోదయ్యాయని, 339 మరణాలు నమోదయ్యాయని తెలిపారు. ప్రజా భద్రత, నగర ప్రణాళికలో నిమగ్నమైన భాగస్వాములు అందరూ కలిసి వనరులను మెరుగ్గా పంచుకోవాలని, డెంగ్యూ ముప్పును ఎదుర్కోవడానికి సమర్ధవంతంగా ప్రణాళిక చేయాలని ఆమె కోరారు. వేగవంతమైన పట్టణీకరణ, వాతావరణ మార్పులు దోమల ద్వారా వ్యాపించే ఈ వ్యాధికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో సవాళ్లను మరింత తీవ్రతరం చేశాయని ఆమె ముఖ్యంగా ప్రస్తావించారు.

NSD

TELANGANA GOVERNOR

తెలంగాణ గవర్నర్, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కూడా అయిన డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ రాజీనామాను సమర్పించారు. రాష్ట్రపతికి రాజీనామా లేఖను సమర్పించినట్లు హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ ఒక ప్రకటనలో తెలియజేసింది. రాజీనామాను ఇంకా ఆమోదించాల్సి ఉంది. కాగా, తమిళిసై చెన్నై సౌత్ నుంచి లేదా తమిళనాడు నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తారని తెలుస్తోంది.

NSD

**EVE. PM SHIVAMOGGA RALLY**

Prime Minister Narendra Modi came down heavily against the call given to eliminate Shakti in Mumbai's Shivaji park yesterday. Taking strong exception to the statement by the Congress leader, the Prime Minister said that it is an insult of Maa Bharati, Nari Shakti, Karnataka Mata and Shivaji Maharaj who worshipped Maa Bhavani. He highlighted the importance of Shakti in Hinduism and said that it was for this reason that the spot touched by Chandrayaan rover is named as Shiv Shakti point. In his attack against Congress, he charged that the British had handed over their principle of Divide and Rule to the Congress party. He alleged that Congress divided the country on religious lines, it divides on the basis of caste, community, language and region. He recalled the statement given by Congress MP D K Suresh for a separate country in South India.

The senior BJP leader and Prime Minister Narendra Modi further alleged that Congress signifies corruption, loot and appeasement politics and BJP means development and a strong Bharat. He noted that 25 crore people were brought above the poverty line during his tenure in the country. He informed that 75 lakh people benefitted from Ayushman Bharat free medical treatment, 40 lakh poor women were given LPG gas connection and nine lakh people got houses in Karnataka. He assured that in the next term of five years, all the eligible persons will be covered under various social welfare schemes of the Central government. He also pointed out that after 10 years of his governance, the country is today recognised for its green corridors, expressways, Vande Bharat and NAMO Bharat trains, high speed internet, UPI and Metro services.<><><>

**ADD KOLKATA-BUILDING**

In West Bengal, 8 people have died and more are feared to be trapped an under-construction building collapsed at Garden Reach area in Kolkata. Rescue operation is going on. Chief Minister Mamata Banerjee and Governor Dr C V Ananda Bose had visited the place. It is alleged that a pond was filled before construction was started.

**WB- DGP & IGP TRANSFER**

Election Commission of India has asked state government of West Bengal to transfer Mr. Rajeev Kumar (IPS), DGP & IGP to a post not related to election. Commission has asked the state government to nominate a senior officer next to Rajeev Kumar to be appointed as ad hoc DGP of police.

Meanwhile, Commission has also ordered to send by 5pm today, a panel of three eligible officers among whom next DGP &IGP of West Bengal police can be recruited. West Bengal will go to poll on 19th April under the first phase of Lok Sabha election 2024. The lok sabha election will be held in all the seven phases in the state.

**ECI- HOME SECYS**

Ahead of the Lok Sabha elections, the Election Commission today removed the Home Secretaries in six states and West Bengal Director General of Police. Sources said that the Home Secretaries have been removed in Gujarat, Uttar Pradesh, Bihar, Jharkhand, Himachal Pradesh and Uttarakhand. The Secretaries of the General Administrative Department in Mizoram and Himachal Pradesh have also been shifted. Besides, the Poll Body has ordered the removal of Brihanmumbai Municipal Commissioner Iqbal Singh Chahal as well as Additional Commissioners and Deputy Commissioners.

**SIKKIM ELECTIONS**

As per the direction of Election Commission of India the schedule for elections for Sikkim is that the notification will be issued on 20th March, the last date for filing of nominations will be on 27th March, the scrutiny of nominations will be held on 28th March.

Similarly, the last date for the withdrawal of candidature is on 30th March, the date of polls is on 19th April followed by counting of votes for Sikkim Legislative Assembly on 2nd June and for Lok Sabha on 4th June and the date before which elections shall be completed is on 6th June, 2024.

It was also mentioned that no nominations will be accepted during public holidays.

The CEO notified that there are a total of 4,63,929 voters in Sikkim as on 16/03/2024, out of which there are 2,32,381 male voters and 2,31,545 female voters and 03 third gender voters. Under service voters there are a total of 2,469 male voters and 33 female voters, totaling to 2,502 voters. There are a total of 4,192 PwD voters all over the State and a total of 2,473 Senior Citizen electors above 85 years.

In addition the CEO said that Assured Minimum Facilities along with accessibility friendly infrastructure for PwDs and senior citizens will be made available in all polling stations. Moreover, for voters under essential services such as Health, PHE, Power, Media and others, he said that they are also eligible for postal ballots.

The CEO mentioned that the State has a total of 573 Polling stations with 88 polling stations falling under urban areas and 485 in rural areas. Adequate CAPF Forces

and Micro-Observers will be deputed at critical polling stations which will also have webcasting arrangements.

Highlighting, the role of women in the electoral process the CEO said that 32 women polling teams has been proposed in the State. Similarly, a Polling Station managed by them is being set up at Gangtok district. He also stated that there will be 06 model polling stations.

**AJMER TRAIN-MISHAP**

Four coaches and the engine of the Sabarmati-Agra superfast train derailed near Ajmer in Rajasthan last night. Officials said, no one was injured in the incident. Train number 12548 heading to Agra derailed at 1.04 am near the home signal of Madar. In the wake of the ongoing track repair works, the Railways has cancelled six trains on the route today.

**TELANGANA GOVERNOR**

Telangana Governor and Lieutenant Governor of Puducherry Dr. Tamilisai Soundararajan has tendered her resignation with immediate effect. In a communique, Raj Bhavan in Hyderabad informed this that the resignation letter has been submitted to the President of India. The resignation is yet to be accepted. Meanwhile, sources said that Dr Tamilisai will contest the Lok Sabha Election from Chennai South or somewhere from Tamil Nadu.

**NDMA-CONFERENCE**

National Disaster Management Authority (NDMA) Member Rajendra Singh has stressed that community led disaster mitigation initiatives are a crucial step in strengthening the emergency response mechanism. He said, overall preparation is everyone's preparation to reduce disaster risk. He was speaking at the inaugural session of a two-day conference on industrial safety and Disaster risk reduction in New Delhi today.

Talking on the culture of safety, Mr. Singh said, the industry needs to work with the 'Team India' approach for disaster risk management. He said, cooperation from all the stakeholders including central government, state government, organizations and local people is crucial to effectively deal with disasters. He pointed out that the safe evacuation of 41 laborers trapped in the tunnel of Silkyara, Uttrakhand is a great example of collaborative approach.

Appreciating the adoption of risk management plans by Ministries and other government bodies, Mr Singh urged the industry to have their own disaster management plan so that they can tackle the situation in an effective manner.

**SC-SBI BOND**

The Supreme Court today directed the State Bank of India to make a complete disclosure of all details related to electoral bonds, including the unique bond numbers that would disclose the link between the buyer and the recipient political party, by

March 21. A five-judge constitution bench headed by Chief Justice D Y Chandrachud said there is "no manner of doubt" that the SBI is required to disclose complete details of the bonds. It directed the SBI chairman to file an affidavit before it by 5 in the evening on March 21 indicating that the bank has disclosed all the details.

**ASSAM - LS POLLS**

In Assam, the election campaign for the Lok Sabha polls has begun in the state following the declaration of the schedule. Polling for the 14 seats will be held in three phases in the state. The BJP and its allies Asom Gana Parishad and UPPL declared their candidates for all 14 seats . The BJP will contest in 11 seats while Asom Gana Parishad will field candidates in 2 seats while UPPL will fight in 1 seat. The Congress has also declared candidates for 12 seats and the party will support Asom Jatiya Parishad at Dibrugarh. Other parties including TMC, AAP, Bodoland People's Front, CPI-M declared party lists. Chief Minister and senior BJP leader Himanta Biswa Sarma is holding rallies today at Karimganj seat . Other senior leaders of different political parties are also attending public meetings and rallies today to woo the voters.

**DENGUE CONCLAVE**

Union Health Ministry's Additional Secretary Lamchongoi Sweety Changsan has stressed on multi-sectoral planning in fighting against Dengue. Addressing the Dengue Conclave today in New Delhi, Mrs. Changsan said that cases of dengue have been increasing at an alarming pace. She added that three lakh cases of dengue were registered in the country in the last year and three hundred 39 fatalities were reported. She urged that all stakeholders of public safety and city planning should come together to better share resources and plan efficiently to tackle the menace of dengue.

Speaking to Akashwani News, the Additional Secretary highlighted that rapid urbanization and climate change have exacerbated the challenges in the fight against the mosquito-borne disease. She has hoped that the conclave would provide a platform for presenting productive ideas and insights.